Event Name: **A Three day workshop on Embedded Systems**

Speakers: Miss. P. Shakambari

Conducted By: ECE Department

Date: 07-03-2020



CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034.
(Approved by AICTE, Affiliated to ANU)
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2008 Certified)

లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై
మూడు రోజుల వర్క్‌షాప్ ముగింపు తేది : 07-03-2020

" నిత్యం వినియోగించే ప్రతి ఎలక్ట్రానిక్ పరికరంలో ఎంబెడెడ్ సిస్టమ్స్ అనేది ఒక వెన్నముకగా పనిచేస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యా అభివృద్ధి సంస్థ, విజయవాడ నుండి విచ్చేసిన కుమారి. పి. శాఖంబరి గారు తెలిపారు.

తాడికొండ మండలం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబెడెడ్ సిస్టమ్స్ ద్వారా ఎలక్ట్రానిక్ నమూనాలను రూపకల్పన చేయడంపై ఈ.సి.ఈ విభాగం వారు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వారిచే మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు ఈ సందర్భంగా శిక్షకులుగా విచ్చేసిన కుమారి. పి. శాఖంబరి గారు మాట్లాడుతూ "ఎంబెడెడ్ సిస్టమ్స్ అనేది ఉద్దేశించిన పనిని నిర్వహించు డానికి హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్‌ల కలయిక. యంత్రాలు, పరికరాలు లేదా కర్మాగారం యొక్క పనితీరును నియంత్రించడానికి, సహాయం చేయడానికి లేదా పర్యవేక్షించేందుకు ఎంబెడెడ్ సిస్టమ్స్‌ను ఉపయోగిస్తారు' అని వివరించారు.

కళాశాల ప్రిన్సిపల్ డా॥ యమ్. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ "విద్యార్థులు ప్రయోగాత్మకంగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి" అని తెలిపారు.

CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034.
(Approved by AICTE, Affiliated to ANU)
(Accredited by **NAAC** with 'A' Grade, An ISO 9001-2008 Certified)

కళాశాల సి.ఈ.వో డా॥ బి. రవీంద్ర బాబుగారు మాట్లాడుతూ "ఎంబెడెడ్ సిస్టమ్స్ వర్క్‌షాప్‌లో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులకు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు" అని తెలిపారు.

కళాశాల ఈ.సి.ఈ విభాగాధిపతి డా॥ టి. రామకృష్ణగారు మాట్లాడుతూ "ఇటువంటి వర్క్‌షాపులను వినియోగించుకొని ఈ.సి.ఈ విద్యార్థులు తమ నాల్గవ విద్యా సంవత్సరంలో ప్రాజెక్టులను సులభంగా తయారు చేయగలరని తెలిపారు.

ఈ వర్క్‌షాప్ నందు అధ్యాపక బృందం, మూడవ సంవత్సరం ఈ.సి.ఈ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ 7.3.2020

PRINCIPAL
CHALAPATHI INSTITUTE OF
ENGINEERING & TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM,
GUNTUR-34